# అభివృద్ధి చేశా.. ఆశీర్వదించండి

- కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే చీకటి రాజ్యమే
- వ్యవసాయశాఖమంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి
- వనపర్తి మండలంలో విస్తృత ప్రచారం



చిట్యాల గ్రామంలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

వనపర్తి, నవంబర్ 19: వనపర్తి నియోజకవర్గం అభివృద్ధి కోసం మనస్సు పెట్టి పని చేశానని, మరోసారి ఆశీర్వదించాలని మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ప్రజలను కోరారు.ఆదివారం మండలంలోని వెంకటపురం,అంకూర్,చిమనగుంటపల్లి, చిట్యాల, తూర్పు తండాలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల కోసం నిబ్ధతతో పనిచేస్తే వారే కడుపులో పెట్టుకొని కాపాడుకుంటారన్న తాను విశ్వసిస్తానున్నా రు. ప్రచారంలో ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చిన ప్రజలు,అభిమానులే ఇందుకు నిదర్శనమని తెలిపారు. గత ఎనికల్లో ఇచ్చిన హామీలను, సాగునీటి రంగంలో విజయాలను సాధ్యం చేసినప్పుడు తనకు కలిగి ఆనందాన్ని వర్ణించలేనిదన్నారు. నాడు వనపర్తి జిల్లాలోని పలు గ్రామాల్లోని పొలాలు బీడు పడి వలసలు వెళ్లిన గ్రామాలను సైతం అభివృద్ధి పథంలోకి తీసుకొచ్చామని, నాటి పరిస్థితులు ఇప్పుడు లేవని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ సహకారంతో కృష్ణమ్మ జలాలతో చెరువులు నింపామన్నారు. సీఎం కేసీఆర్ ఉన్నంత కాలం తెలంగాణ రాష్ట్రానికి తిరుగులేదని చెప్పారు. సీఎం కేసీఆర్ రూపొందించిన ఎన్నికల మ్యానిఫెస్టో సకలజనుల సంక్షేమానకి వరంలా ఉన్నదన్నారు. అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈనెల 30 వ తేదీన కారుగుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి, సర్పంచులు భానుప్రకాశ్‌రావు, రామేశ్వరీ,విష్ణువర్ధన్‌రెడ్డి, లక్ష్మణ్‌నాయక్,పుల్జీన్‌నాయక్,పీఏ సీసీఎస్ చైర్మన్లుల వెంకట్రా వు, మధుసూదన్‌రెడ్డి, డాక్ట ర్ బూపేశ్‌కుమార్, జిల్లా శిక్షణ తరుగతుల కన్వీనర్ పురుషోత్తంరెడ్డి, మండల అధ్యక్షుడు మాణిక్యం, ఎంపీటీపీ ధర్మనాయక్, ధర్మశాస్త్రి, రాజేశ్వరీ, నాయకులు జాతృనాయక్, సుదర్శన్‌రెడ్డి, ఎత్తంరవి, రాము, పాల్గొన్నారు.



మంత్రి నిరంజన్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న మాజీ ఎంపీటీసీ తిరుపతయ్య

### అప్నే తండా.. అప్నే రాజ్యం

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతోనే తండాల్లో గిరిజనులకు అప్నే రాజ్యం వచ్చిందని మంత్రిసింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నా రు. ఆదివారం సాయంత్రం మండలంలోని కీర్యా తండా, గుంతతండా,అప్పాయిపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలు తండావాసులను కేవలం ఓటుగానే వాడుకున్నారని, కానీ తెలంగాణ వచ్చాకే తండాల్లో వెలుగు వచ్చిందన్నారు. తండాలను గ్రామ పంచాయితీలుగా చేసి వారి జీవనోపాధికి తోడ్పుటునందించింది కేవలం సీఎం కేసీఆర్,బీఆర్ఎస్ ప్రభుత్వమేనన్నారు. నియోజకవర్గంలోని అన్ని తండాలను గ్రామ పంచాయితీలు చేసుకొని వాటి అభివృద్ధికి తోడ్పుటునందించామన్నారు. కారుగుర్తు కు ఓటు వేసి గెలిపించాలని గిరిజనులను మంత్రి నిరంజన్‌రెడ్డి కోరారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి,శిక్షణ తరగతుల కన్వీనర్ పురుషోత్తంరెడ్డి, మండల అధ్యక్షులు మా ణిక్యం, గొర్రెల కాపరుల సంఘం జల్లాఅధ్యక్షుడు కురుమూర్తియాదవ్, సింగిల్ విండో చైర్మన్లు వెంకట్రావ్,మదుసూదన్‌రెడ్డి, రఘువర్ధన్‌రెడ్డి, ఎంపిటిసి ధర్మనాయక్,కో ఆప్షన్ మెంబర్ ఉస్మన్, మండల రైతు బంధు సమితి అధ్యక్షుడు నరసింహా, బీఆర్ఎస్ నాయకులు సుదర్శన్ రెడ్డి,రాము,సక్రునాయక్,తదితర గిరిజన మహిళలు,యువకులు పాల్గొన్నారు.

### తిరిగి బీఆర్‌ఎస్‌లోకి ..

కాంగ్రెస్ నాయకుల బలవంతంతో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరిన వనపర్తి మండలం కడుకుంట్ల గ్రామ ఎంపీటీసీ తిరుపతయ్య తిరిగి ఆదివారం మంత్రి నిరంజన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా తిరుపతయ్య మాట్లాడుతూ శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరినా తన మనస్సుంతా బీఆర్ఎస్ పార్టీలోనే ఉందని, తన ఆవేదనను మంత్రిని కలిసి వ్యక్తం చేసుకున్నానన్నారు. అందుకు మంత్రి తనకు అండగా ఉంటానన్నారని తెలిపారు. ఈ ఎన్నికల్లో మంత్రి నిరంజన్‌రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తానని తెలిపారు.

### తండాల రూపురేఖలు మారాయి

వనపర్తి రూరల్ నవంబర్ 19 : తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం తండాల తండాల రూపురేఖలు మారాయని మంత్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. ఆదివారం కీర్యా తండా, గుంత తండా, అప్పాయిపల్లి తండాల్లో ఆయన ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా పర్యాంటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్కప్పుడు తండాలకు కనీసం రోడ్లు సౌకర్యం లేక ప్రజలు పడుతున్న బాధను గుర్తించి వెంటనే రోడ్లు ఏర్పాటుకు శ్రీకారం చుట్టామని గుర్తు చేశారు. అలాగే అప్పాయిపల్లి తండా అభివృద్ధి కాకపోవడానికి కారణం గత పాలకులేనన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

---

## కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మరు

- మక్తల్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆంజనేయగౌడ్



సమావేశంలో మాట్లాడుతున్న ఆంజనేయ గౌడ్

అమరచింత, నవంబర్ 19: నలబై ఏండ్ల పాలనలో తెలంగాణ ప్రాంతాన్ని నిర్లక్ష్యం చేసిన కలహాల కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల సమయంలో చెప్పే కల్లబొల్లి మాటలను ప్రజలు నమ్మెస్థితిలో లేరని మక్తల్ ని యోజక వర్గ ఎన్నికల ఇన్‌చార్జి ఆంజనేయగౌడ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని పద్మశాలి ఫంక్షన్‌హాల్లో నిర్వహించిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకలు, కార్యకర్తలు సీఎం కేసీఆర్ సారథ్యంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సం క్షేమ పథకాలు, నియోజకవర్గంలో ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి చేపట్టిన అభివృద్ధిని గడప గడపకు వివరించడంతో పాటు, వివిధ పథకాల ధ్వారా లబ్ధి పొందిన వారిని కలిసి మ్యానిఫెస్టోని వివరిస్తే గతంలో కన్నా రెండింతల మెజార్టీతో ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి విజయం సాధిస్తారన్నారు. కారు గుర్తుకు ఓటేస్తే మక్తల్ కు చిట్టెం రామ్మోహన్‌రెడ్డి ఒక్కరే ఎమ్మెల్యేగా ఉంటారని, అలా కాకుండా కాంగ్రెసుకు ఓటు వేస్తే మక్తల్ నియోజకవర్గంలో ఉన్న ఏడు మండలాలపై ఏడు మంది కాంగ్రెస్ నాయకులు వాలిపోయి ఏడు మండాలలను పంచుకు తీంటారని ప్రజలు జరిగిన అభివృద్ధి పై ఆలోచన చేసి ఓటు వేసేలా బీఆర్ఎస్ నాయకులు ప్రతి ఇంటికి వెళ్లి వివారించాలని ఆంజనేయగౌడ్ సూచించారు. కార్యక్రమానికి మండల ఎన్నికల ఇన్‌చార్జి రామకృష్ణ అధ్యక్షత వహించగా, మార్కెట్ చైర్మన్ రాజు, మాజీ జెడ్పీటీసీ రాజేందర్‌సింగ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమేశ్, పట్టణ అధ్యక్షుడు నర్సింహులుగౌడ్, బీఆర్ఎస్వీ ఉమ్మడి జిల్లాల మాజీ అధ్యక్షుడు నరేశ్‌రెడ్డి, వనపర్తి జిల్లా కో ఆర్డీనేటర్ తోకలి రమేశ్, మున్సిపాల్ కౌన్సిలర్లు లేనిన్, సింధూ, కో ఆప్షన్ సభ్యుడు ఏపీ రాజేందర్ బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

---

## నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం

- నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త ప్రమోద్‌రెడ్డి



వంగూరు ప్రమోద్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న బీజేపీ నాయకులు

ఖిల్లాఘణపురం, నవంబర్ 19: వనపర్తి నియోజకవర్గ అభివృద్ధియే వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ధ్యేయమని నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త ప్రమోద్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని తిరుమలాయపల్లి గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు ప్రమోద్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి గెలాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సంద్భంగా మాట్లాడుతూ మంత్రి నిరంజన్‌రెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం చైర్మన్‌గా ఉంటు నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని, మంత్రి చేసిన అభివృద్ధిని గమనించిన ప్రజలు 2018లో భారీ మెజార్టీ ఇచ్చి గెలిపించుకున్నారని, మంత్రి గెలిచిన మరుక్షణం నుంచే ఉత్సాహంతో మంత్రి నిరంజన్‌రెడ్డి నియోజకవర్గాన్ని కనీవిని ఎరుగని రీతిలో అభివృద్ధి చేశారని గుర్తుచేశారు. గత ఎన్నికల్లో ఇచ్చిన మెజార్టీ కంటే రానున్న ఎన్నికల్లో భారీ మెజార్టీని ఇచ్చి మంత్రి గెలుపులో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు, పార్టీలో చేరిన వారు తదితరులు ఉన్నారు.

### నమూనా బ్యాలెట్ల పంపిణీ

రాబోయే ఎన్నికల నేపథ్యంలో ఆదివారం బీఆర్ఎస్ నాయకులు నమూనా బ్యాలెట్ ఈవీఎంలను అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డిని రానున్న ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించుకొని మరింత అభివృద్ధిని సాధించుకుందామన్నారు. బ్యాలెట్‌లోని కారు గుర్తుకు ఓటు వేసి మంత్రిని గెలిపించుకుందామన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సామ్యానాయక్, మండల బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాళ్లకృష్ణయ్య, నాయకులు వెంకటేశ్వర్‌రెడ్డి, విక్రమ్, భూమయ్య, మల్లేశ్ తదితరులు ఉన్నారు.

### ఇంటింటి ప్రచారం

శ్రీరంగాపురం, నవంబర్ 19: మండలంలోని నాగరాల గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు జోరుగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రాధాకృష్ణ మాట్లాడుతూ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశాల మేరకు ఇంటింటి ప్రచారంలో ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోను వివరిస్తూ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసేలా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలోబీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### పెబ్బేరు మండలంలో..

పెబ్బేరు, నవంబరు 19: పెబ్బేరు మండలంలో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం జోరందుకుంది. అన్ని గ్రామాల్లో సర్పంచులు, నాయకు ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు. పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలి వచ్చి కారుకు ఓటేయాలని కోరుతున్నారు. ఎన్నికల మ్యానిఫెస్టో ప్రతులను పంపిణీ చేస్తున్నారు. పెబ్బేరు మున్సిపాలిటీలోనూ వార్డుల్లో కౌన్సిలర్లు, నాయకులు ముందుండి కార్యక్రమం నిర్వహిస్తున్నారు.



శ్రీరంగాపూర్ మండలం తోమాలపల్లెలో ప్రచారం చేస్తున్న నాయకులు



పెబ్బేరు మండలంలో బీఆర్‌ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం